
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం



ఖమ్మం

సోమవారం 18
నవంబర్ 2024


# మా భూమిని ఇప్పించండి



## అధికారులు పట్టించుకోవడం లేదు.

## విలేకరుల సమావేశంలో బాధితులు ఆవేదన

**కారేపల్లి, నవంబర్ 17,ప్రజా జ్యోతి :**

చట్టా ప్రకారం వీలునామా ఉన్న మ భూమి పైకి మేము వెళు తుంటే పథకం ప్రకారం తమ భూమిని కాజేయాలని తమ బంధువులు అక్రమంగా అడ్డుకుంటున్నారు, అధికారులను ఆశ్రయిస్తే వారు సైతం పట్టించుకోవడంలేదు, తమ భూమిని తమకు ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఇప్పించాలని బాధితులు కోరారు. మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన గిరిజన కుటుంబం ఆదివారం మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన గిరిజన కుటుంబం ఈసాల వెంకన్న తమ కుటుంబ సభ్యులతో కలిసి మండల కేంద్రమైన కారేపల్లిలో విలేకరులతో మాట్లాడారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన ఈసాల పెద్ద బుచ్చయ్యకు తమ వాటాగా సుమారు ఏ 14.06 కుంటల భూమి తన తండ్రి ద్వారా సంక్రమించింది. ఈ క్రమంలో పిల్లలు లేని ఈసాల పెద్ద బుచ్చయ్య కుల ఆచారం ప్రకారం తన అన్న కుమారుడైన ఈసాల చిన్న బుచ్చయ్యను దత్తత స్వీకరించారు. కాలానుగుణంగా పెద్ద బుచ్చయ్య మృతి - మిగతా3లో

## రిజర్వేషన్ అమలుపై ప్రభుత్వానికి

# నివేదిక సమర్పణ

**తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమీషన్ చైర్మన్ బూసాని వేంకటేశ్వర రావు**

**స్థానిక సంస్థల ఎన్నికలలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ లు**

**ఖమ్మం కలెక్టరేట్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా వివిధ సంఘాల నుంచి స్థానిక సంస్థలు రిజర్వేషన్ దామాషాపై అభిప్రాయాలను తెలుసుకున్న కమీషన్ చైర్మన్**



స్థానిక సంస్థలలో రిజర్వేషన్ అమలు చేసేందుకు వివిధ సంఘాల నుండి వచ్చిన ప్రతిపాదనలను క్రోడీకరిస్తూ నివేదికను ప్రభుత్వానికి నిర్ణీత సమయంలో సమర్పిస్తామని తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమీషన్ చైర్మన్ బూసాని వేంకటేశ్వర రావు అన్నారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపును పేర్కొనే అంశంపై ఉమ్మడి జిల్లా పరిధిలో నిర్వహించిన బహిరంగ విచారణలో తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమీషన్ చైర్మన్ బూసాని వేంకటేశ్వర రావు, సెక్రటరీ బి. సైదులు, ఖమ్మం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు.

- మిగతాలోపలిపేజీలో

# బీసీ డెడికేషన్ కమిషన్ చైర్మన్‌కి వినతి పత్రం



ఆదివారం ఖమ్మం నగరంలో కలెక్టరేట్ లో జరిగిన బీసీ కులాల ప్రజాభిప్రాయ సేకరణలో కార్యక్రమంలో భాగంగా బీసీ డెడికేషన్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు కి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా తరఫున ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాల్సిన - మిగతాలోపలిపేజీలో



# గ్రూప్ -3 పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 87 పరీక్ష కేంద్రాలలో జరుగుతున్న గ్రూప్- మూడు పరీక్షల నేపథ్యంలో బందోబస్తు పరిశీలించేందుకు ఆదివారం నగరంలోని ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కాలేజ్ పరీక్ష కేంద్రాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో వున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్ అధికారులు పోలీస్ పెట్రోలింగ్, బందోబస్తుతో అప్రమత్తం వుండాలని ఆదేశించారు.

# ఈశా గ్రామోత్సవ త్రో బాల్ ఆటలో గెలుపొందిన విజేతలు






## గ్రామీణ యువత క్రీడ రంగంలో రాణించాలి

రఘునాధపాలెం ప్రజా జ్యోతి : నేటి సమాజంలో మహిళలు వయసుతో సంబంధం లేకుండా పురుషులతో సమానంగా క్రీడల్లో రాణించడం అభినందనీయమని పలువురు హర్షించగా విషయం ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ క్రీడా మైదానంలో నిర్వహించిన పూర్తిస్థాయి క్రీడా సందడి కొనసాగింది. త్రో బాల్ ఆట లో రఘునాధపాలెం మండలం పరిధిలోని 27 టీమ్స్ తో గ్రామాలో త్రోబల్ కోయిచలక,వారియర్స్ టీము మొదటి బహుమతి గెలుపొందింగా,ఆ తరువాత రెండవ పోటీ లో భాగంగా పాపటపల్లి, కామంచికల్, రైల్వే కాలనీ పాపడపల్లి గ్రామాల నుండి జట్ల మధ్య హెూరాహెూరీగా సాగిన ఫైనల్లో సమిష్టిగా రాణించడంతో విజయం సాధించారు. వయసుతో తేడా లేకుండా ఒకేసారి మైదానంలో సందడి చేశారు. మొదటి బహుమతిగా మెడల్ మరియు 5 వేల రూపాయలు గెలుపొందారు. హైదరాబాద్లో పోటీకి అర్హత సాధించింది.అక్కడ డిసెంబర్ 13న మొత్తం 26 టీంలు పాల్గొంటాయని అక్కడ కూడా విజయం సాధిస్తే తమిళనాడులోని కోయంబత్తూర్ ఈషా ఫౌండేషన్ లో మూడవ అంచె పోటీలు జరుగుతాయి.. మొదటి ప్రైజ్ 5 లక్షలు గత కొన్ని రోజుల నుండి గ్రామంలోని క్రీడా మైదానంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రోత్సహించబడుతున్న మహిళలు క్రీడల్లో రాణిస్తూ తమకు తామే సాటిగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా త్రో బాల్ లో గెలుపొందిన విజేతలకు గ్రామస్తులు, పలువురు రాజకీయ నాయకులు, అభినందనలు తెలియజేశారు,

# జిల్లాలో తుంబూరు దయాకర్ రెడ్డి పర్యటన



## పలు వివాహాది శుభకార్యాక్రమలకు హాజరు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా చింతకాని మండలం రామకృష్ణాపురంలో



కన్నెబోయిన నాగేశ్వరరావు గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. ముదిగొండ మండలం న్యూలక్ష్మీపురం, పమ్మి గ్రామాల్లో, బోనకల్ మండలం చిరునోముల, మధిర మండలం వంగవీడు, నిదానపురం గ్రామాల్లో, ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి, ఖమ్మం నగరంలోని ఎంబీ గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్తీకమాస వనసమారాధన వేడుకలో పాల్గొన్నారు.

# గ్రూప్ -3 పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్



## గ్రూప్ -3 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు.

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 87 పరీక్ష కేంద్రాలలో జరుగుతున్న గ్రూప్- మూడు పరీక్షల నేపథ్యంలో




బందోబస్తు పరిశీలించేందుకు ఆదివారం నగరంలోని ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కాలేజ్ పరీక్ష కేంద్రాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో వున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్ అధికారులు పోలీస్ పెట్రోలింగ్, బందోబస్తుతో అప్రమత్తం వుండాలని ఆదేశించారు.

# రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపం ఏసి మరియు నూతన సముదాయాల ప్రారంభం



మధుర ఆర్సి ప్రజా జ్యోతి : డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వ ర రావు గారు ఆధ్వర్యంలో రిక్రియేషన్ క్లబ్ లో ని ర్మించిన కళ్యాణ మండ పం ఏసి మరియు భోజ నాల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన షెడ్డులను ఘనంగా ప్రా రంభించిన మధిర మున్సి పల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసి రెడ్డి రామనాదం, వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తి కుతంబాక కృష్ణ ప్రసాద్ ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కట్ట గాంధీ , చావ రామకృష్ణ , చావారామకృష్ణ , చల్ల సత్యనారాయణ , లగడపాటి పుల్లారావు , పుల్లారావు గారు మేడేపల్లి నాగేశ్వరావు , గడ్డం రమేష్ , ములకలపల్లి మోహన్ రావు ఇతర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మధిరలో ప్రత్యక్షమైన అఘోరి



మధిర ఆర్ సి ప్రజా జ్యోతి : ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభ పూజా కార్యక్రమాలకు హాజరైన అఘోరి..ఆ ప్రైవేట్ ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని..ఈ సందర్భంగా అఘోరి కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకున్న డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని .

# బీసీ ల సమస్య ల పై వినతి పత్రం సమర్పించిన ఆర్జేసి కృష్ణ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : రాష్ట్రం లోని బీసీ కులస్తుల సమస్యలు పరిష్కరించాల ని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండాల కృష్ణ కోరారు.ఈమేరకు ఆదివారం జిల్లాలో పర్యటించిన బీసీ కమీషన్ ఛైర్మన్ వెంకటేశ్వర రావు కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు కొత్తా సీతారాములు, మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ అమలుపై ప్రభుత్వానికి నివేదిక సమర్పణ

**తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమీషన్ చైర్మన్ బూసాని వేంకటేశ్వర రావు**

**స్థానిక సంస్థల ఎన్నికలలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ లు**

**ఖమ్మం కలెక్టరేట్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా వివిధ సంఘాల నుంచి స్థానిక సంస్థలు రిజర్వేషన్ దామాషాపై అభిప్రాయాలను తెలుసుకున్న కమీషన్ చైర్మన్**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : స్థానిక సంస్థలలో రిజర్వేషన్ అమలు చేసేందుకు వివిధ సంఘాల నుండి వచ్చిన ప్రతిపాదనలను క్రోడీకరిస్తూ నివేదికను ప్రభుత్వానికి నిర్ణీత సమయంలో సమర్పిస్తామని తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమీషన్ చైర్మన్ బూసాని వేంకటేశ్వర రావు అన్నారు.ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపును పేర్కొనే అంశంపై ఉమ్మడి జిల్లా పరిధిలో నిర్వహించిన బహిరంగ విచారణలో తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమీషన్ చైర్మన్ బూసాని వేంకటేశ్వర రావు, సెక్రటరీ బి. సైదులు, ఖమ్మం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు.మొదట కలెక్టరేట్ ఆవరణలో రిజిస్ట్రేషన్ సెంటర్, నమోదు కేంద్రంను కమిషన్ చైర్మన్ పరిశీలించారు. అనంతరం వివిధ సంఘాలు, వ్యక్తుల నుండి విజ్ఞాపణలు స్వీకరించారు. కమీషన్ చైర్మన్ కు వడ్డెర సంఘం ప్రతినిధులు, సంచార జాతుల ప్రతినిధులు, విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాలు, ముస్లిం, మైనారిటీ, మత్స్యకారుల సంఘం, ఆల్ ఇండియా ఓబిసి కులాల, పూసల, చాకలి, దుదెకులు, యాదవ, గొల్ల కురుమ, సంచార ముస్లిం జాతి, కుమ్మరి, ఎంబీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ దామాషా అమలు, తమ వర్గాలకు ఉన్న వివిధ సమస్యలపై అభిప్రాయాలు తెలుపుతూ విజ్ఞాపణలు అందజేశారు. ఈ సందర్భంగా కమీషన్ చైర్మన్ బూసాని వేంకటేశ్వర రావు మాట్లాడుతూ, స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల ప్రజల రిజర్వేషన్ దామాషా ఖరారు చేసేందుకు ప్రభుత్వం డెడికేటెడ్ బీసీ కమిషన్ ను ఏర్పాటు చేసిందని తెలిపారు. రిజర్వేషన్ సంబంధిత అంశాలు మాత్రమే తెలియ జేయాలని, మిగిలిన అంశాలు బీసీ కమీషన్ పర్యటనలో తెలపాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేలో విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ క్రింద వృత్తుల జనాభా వివరాలు విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ క్రింద నమోదు చేసి గుర్తించాలని కోరగా, ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని కమిషన్ చైర్మన్ తెలిపారు. కార్పొరేటివ్ సొసైటీ యాక్ట్ కింద నిర్వహించే ఎన్నికలు రాష్ట్ర ఎన్నికల సంఘం పరిధిలోకి రావని, ఆ అంశం తన పరిధిలో లేదని అన్నారు. స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ దామాషా అమలుపై వివిధ సంఘాల ప్రతినిధుల నుంచి సేకరించిన ప్రతిపాదనలు, అభిప్రాయాలను ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నెలలో నివేదిక ఇవ్వనున్నట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ ఉప సంచాలకులు వి. రమేష్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల బిసి సంక్షేమఅధికారులు జి. జ్యోతి, ఇ.ఇందిర, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, సహాయ బిసి సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాములేరు విహార యాత్ర లో విశ్వశాంతి విద్యార్థులు.



సత్తుపల్లి నవంబర్17 ప్రజా జ్యోతి: పట్టణం లోని విశ్వశాంతి విద్యార్థులు విహారయాత్రలో భాగంగా సత్తుపల్లికి 60 కిలోమీటర్ల దూరంలో బూర్గంపాడు సమీపంలో గల విశాలమైన పాములేరులో ఖుషి ,ఖుషి గా సందడి ఆదివారం చేశారు.పాములేరుకు ఎంతో ప్రత్యేకత వుండటం తోఇరువైపులా చెట్లతో , విశాలంగా ఉండడంతో ఎటు ,వెడల్పైన ఆ ఏటిలో గోదావరి వైపు ప్రవహించే స్వచ్ఛమైన నీరు రెండు అడుగుల లోతు వరకు మాత్రమే ఉంటుంది, పాములేరు సురక్షితమైన, సుందర ప్రదేశం కావడంతో విద్యార్థులు నీరు ,ఇసుక, చెట్ల చెంతన ఆట ,పాటతో ఆనందోత్సవంతో రోజంతా సందడి చేశారు. నీటిలో వాలీబాల్ కబడ్డీ, పరుగు పందెం , కుప్పిగంతులు తదితర జలకాలాటలతో ఉత్సాహంగా గడిపారు. నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులకు,ఈ విహారయాత్ర ఎంతగానో మానసిక ఆనందాన్ని కలిగించిందని విశ్వశాంతి పాఠశాల యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు , సత్యనా రాయణ తెలిపారు. కుటుంబాలు, కుల, మతాలకతీతంగా జరిగే వి హారవి హార యాత్రల వలన మానవ సంబంధాలు, స్నేహ ఆత్మీయ స ంబంధాలు బలపడతాయని,మానసికఉత్తేజం కలుగుతుందని వారు పేర్కొన్నారు.

# సింగరేణి గ్రామ మాల మహానాడు అధ్యక్షుడిగా పీరయ్య.



కారేపల్లి, నవంబర్ 17,ప్రజా జ్యోతి :సింగరేణి గ్రామ శాఖ మాల మహానాడు అధ్యక్షుడిగా మైపా పిరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సింగరేణి మండల మాల మహానాడు సమావేశం ఆదివారం కారేపల్లి లో మండలాధ్యక్షులు సోమందుల రాములు, ఉపాధ్యక్షులు బిందె రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటో తారీకు నాడు హైదరాబాదులో జరిగే మాలల సింహ గర్జనకు అన్ని మండలాల నుంచి హాజరు కావాలన్నారు. అందులో భాగంగానే మాల మహానాడు కమిటీలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. సింగరేణి గ్రామ శాఖ అధ్యక్షులుగా మైప పీరయ్య, ఉపాధ్యక్షులు తులసి మొగ్గ శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి సోమందుల బాలకృష్ణ, కార్యదర్శి నందమూరి నరేష్, కోశాధికారి పిట్టల నాగరాజు, కార్యవర్గ సభ్యులు తొగర శ్రీను, సోమందుల వెంకటేశ్వర్లు, చెవుల అనిల్, తోగరు వీరభద్రం, తొగరు పోతయ్య, మేదరి వెంకన్న, అంజిబాబు, ముఖ్య సలహాదారులుగా తలారి దేవ ప్రకాష్, తొగరు రామస్వామి, తలారి చంద్ర ప్రకాష్, మైపా నరసయ్య, భోగిళ్ళ వెంకటేశ్వర్లు, పొక్కిలి యుగంధర్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకుల ఆధ్వర్యంలో పోరాటాలు సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేదరి టోని, చెవుల చందు, తొగరు రాంబాబు, తొగరు రమేష్, తలారి అనిల్, గుంజా రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి





## సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి: పోటు ప్రసాద్.

పెనుబల్లి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని లింగగూడెం, గట్టుగూడెం గ్రామాల్లో ఆదివారం సిపిఐ శతజయంతి సందర్భంగా పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పోరాట చరిత్ర అజరామరమని అన్నారు. దేశంలో పురాతన పార్టీ సిపిఐ అని డిసెంబర్ 25 నాటికి 100వ సంవత్సరంలో అడుగుపెట్టనుందని తెలిపారు. ఇంత చరిత్ర కలిగిన పార్టీ దేశంలో మరొకటి లేదని అన్నారు. లౌకిక ప్రజాతంత్ర ఉద్యమాలకు సిపిఐ బీజం వేసిందని, దేశంలో సెక్యులర్ వామపక్ష ఐక్యత కోసం దేశవ్యాపిత పార్టీలను ఏకం చేసి దేశ ప్రజానీకానికి ఎనలేని మేలు చేకూర్చిందని పేర్కొన్నారు. పార్టీ శతజయంతి ఉత్సవాలను 2025 సంవత్సరం మొత్తం దేశవ్యాప్తంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగు నరసింహారావు, సిపిఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఇటికాల రామకృష్ణ, పెనుబల్లి సొసైటీ డైరెక్టర్ పద్దం జోగయ్య, పద్దం పుల్లయ్య, పద్దం శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండేందుకే నూతన కార్యాలయం..





## బహుజన సేవాసమితి అధినేత మోదుగు బాలకృష్ణ..

తల్లాడ, నవంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడలో బహుజన సేవాసమితి కార్యాలయాన్ని ప్రారంభించిన మోదుగు బాలకృష్ణ్.) ఖమ్మంజిల్లా తల్లాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన బహుజన సేవా సమితి కార్యాలయాన్ని ఆదివారం వ్యవస్థాపకులు మోదుగు బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు ఈ కార్యాలయం కేంద్రంగా ఉంటుందని తెలిపారు. మండలంలో నిరుపేదలకు అండగా ఉండేందుకు నిరంతరం తనతో పాటు బహుజన సేవా సమితి సభ్యులు అందుబాటులో ఉంటారన్నారు. కార్యాలయంలో పేదలకు ఇచ్చే నిత్యవసర సరుకులు, దుప్పట్లు తదితర సామాగ్రి ఉంటుందన్నారు. ఎవరైనా తనను కలవాలని వస్తే కార్యాలయంలో సంప్రదించవచ్చని కోరారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అనంతరం బాలకృష్ణను పలువురు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, చిన్నఏసు, రుక్మినమ్మ, ధర్మ సోత్ దశరథ్ నాయక్, పొన్నం కృష్ణయ్య, నారపోగు ఆశీర్వాదం, మేడి బసవయ్య, సేవా సమితి సభ్యులు బోనాసి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24 న యాదవ వన సమారాధన ను జయప్రదం చేయండి

## కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర, జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఈనెల 24 ఆదివారం రోజున యాదవుల వన సమారాధన కార్యక్రమం ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఖమ్మం చెరుకూరి గార్డెన్స్ లో జరుగుతుందని, ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రతి యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా జిల్లా అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ యాదవ్ , గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ , జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య , జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపు నిచ్చారు . రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా రాష్ట్ర నాయకులు యాదవ వనభోజనాల కరపత్రాలు ఆవిష్కరణ చేశారు . ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసం లో జరుపుకుంటున్న విదంగా ఈ సంవత్సరం కూడా యాదవ వన సమారాధన కార్యక్రమం ఈ నెల 24 , ఆదివారం నాడు జరుగుతుందని , యుగయుగాల నుండి వనభోజనాల కార్యక్రమం యాదవుల చేత ప్రారంభించబడిందని , ఆనవాయితీగా ప్రతి సంవత్సరం లాగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా , ఎంతమంది అడ్డంకులు చెప్పినప్పటికీ ఈ కార్యక్రమం సజావుగా సాగుతుందని , రాజకీయాల కతీతంగా ప్రాంతాల కతీతంగా ప్రతి యాదవులు తమ కుటుంబాలతో పాల్గొనాలని అన్నారు . ముఖ్యఅతిధులుగా రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ , జాతీయ కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్ , రమేష్ యాదవ్ , లోకేష్ యాదవ్ వాగదాని పుల్లారావు యాదవ్ , చిన్న మల్లేష్ కురుమ , పగడాల మధుతదితరులు పాల్గొంటారని తెలిపారు . ఈ కార్యక్రమంలో లోడిగ వెంకన్న , చేతుల నాగేశ్వరరావు , దుబాకుల వెంకటేశ్వర్లు , దుబాకుల శ్రీనివాస్ , బమ్మిడి శ్రీనివాస్ , బండారు ప్రభాకర్ , కన్నబోయిన రవి , బొంతల అశోక్ , మెండెం వెంకటేశ్వర్లు , నన్నే పోయిన పద్మ , బొల్లి కొండలు , తెల్లబోయిన రమణ , కాసు వెంకటేశ్వర్లు , కనకబండి విజయలక్ష్మి , బాతుల సుధాకర్ , జోనబోయిన పాపయ్య , తోడేటి లింగరాజు , మెండెం శ్రీనివాస్ , పగడాల మధు , మారుతి ఎట్టయ్య , బట్టు కోటేశ్వరరావు , పొదిలి సతీష్ , సత్తి వెంకన్న , మారుతి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# జానపద, మిమిక్రీ కళాకారునికి ఘన సత్కారం

## సామజిక రుగ్మతలపై లంకా అలుపెరుగని పోరాటం

## జాతీయ బాలోత్సవ్ లో "పుతుంభాక, విద్య వేత్త ఆంజనబాబు





మధిర ఆర్సి ప్రజా జ్యోతి : మధిర పట్టణంలో గత రెండు రోజులు నుండి జరిగిన రామ భక్త సీతయ్య కళా పరిషత్ వారి 27వ జాతీయ బాలోత్సవ్ కార్యక్రమంలో ప్రముఖ జానపద మిమిక్రీ కళా కారుడు సామాజిక సేవకుడు "మధిర ఆశ మిత్ర "లంకా కొండ య్యను నిర్వాహకులు పుతుంభక శ్రీ కృష్ణ ప్రసాద్ రావు, మధిర సాంస్కృతిక రధసారది మధిర బాబ్ల ప్రముఖ విద్యవేత్త శ్రీనిధి ఆంజనబాబు కళాకారులు పాకాల పాటి రోశయ్య మోహనరావు మార్వనీ భాయ్ సోని భాయ్ దినకార్ ప్రముఖ కొరియో గ్రాఫర్ నాగరాజు ఇతర కళా కారులు చేతుల మీదుగా ఘనంగా మెడల్, దుస్సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న హెచ్ఐవి /ఎయిడ్స్ మహామ్మారి తో పాటు ప్రస్తుతం మత్తు మందులకు యూవత అలవాటు పడి జీవితాలు పాడు చేసుకుంటు మాదక ద్రవ్యాలు గంజా, కో కైన్ ఇతర మత్తు మందులపై తనదైన శైలిలో ప్రజల్లో కీ దూసుకు పోయి అవగాహన నివారణ ప్రచారం చేయటం అని పలువురు ప్రముఖులు కొండ య్య సేవలు కొని యాడారు.ఇలా సమాజహితం కోసం పరితపిస్తున్న లంకా కొండ య్యను అనేక మంది మేధావులు ప్రముఖులు అభినందనలు తెలుపు తున్నారు.

# సింగరేణి మండలంలో ముమ్మరంగా సీపీఐ సభ్యత్వాల నమోదు.



కారేపల్లి, నవంబర్ 17, ప్రజా జ్యోతి:భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 2025 వ సంవత్సర సభ్యత్వ చేర్పింపు పునరుద్ధరణ కార్యక్రమన్ని సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు ఆదివారం సింగరేణి మండల పరిధిలోని, భాగ్యనగర్ తండాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు పార్టీ సభ్యత్వాలను అ ందజేశారు. వందేళ్ల చరిత్ర గల పార్టీలో సభ్యులుగా చేరుతున్నం దుకు కార్య కర్తలకు విప్లవ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల కార్యదర్శి బోళ్ల రామస్వామి, ఇస్లావత్ బావ్ సింగ్ తదిరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ని అంద చేసిన కాంగ్రెస్ నాయకులు



మధిర ఆర్సి ప్రజా జ్యోతి : సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మాటూరు పేట గ్రామనికి చెందిన కొర్లగంటి వెంకటేశ్వర్లకు 55,000 వేల రూ పాయల చెక్కును మాటూరు పేట గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు తల్లపురెడ్డి కృష్ణారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు సిహెచ్ బుచ్చి రామయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాదల రామా రావు,తలపు రెడ్డి నాగిరెడ్డి, మాదాల రాంబాబు, ధనిశెట్టి మురళి, మాదాల శ్రీనివాసరావు గారు రెంటపల్లి శ్రీనివాసరావు, సిహెచ్ శా ంతయ్య, లంక రామారావు,సేలం దుర్గా రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించినారు. మన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కగ్రామ శాఖ అధ్యక్షులు నాయ కులందరికీ కొర్లగంటి వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలియజేసినారు.

# లడక బజార్ కార్తీక వన సమారాధన



మధిర ఆర్ సి ప్రజా జ్యోతి : కార్తీక వన సమారాధన మధిర లడక బజార్ సమీపంలోని శ్రీ సాయి బాలాజీ నగర్ నివాసితులు వైరా నది ఒడ్డున మల్లాది వాసు తోటలో ఆదివారం. కార్తీక వన సమారాధన కార్యక్రమంని గణంగా నిర్వహించారు ముందుగా కడియాల కుటుంబరావు మంత్రోచ్చా రన మధ్య మహిళలు పూజ కార్యక్రమాలు నిర్వహించారు అన%శీ%తరం కార్తీక వన భోజన కార్యక్రమం పూర్తి చేశారు చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమంలో ఉత్సహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తాళ్లూరి రామారావు,మట్టూరి రాజా,లూఖ్య సర్,సట్టు రామారావు, చపిడి వెంకటేశ్వరరావు,పి.రఫీ,వై-రాంబాబు,ఊట్ల వాసు పలువురు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



## చిమ్మపూడి, కోయచలక గ్రామాలు చెక్కులు పంపిణీ

రఘునాధపాలెం ప్రజా జ్యోతి : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు సహకారంతో రఘు నాధపాలెం మండలం పరిధిలోని పలు గ్రామాలలో కోయచలక, చిమ్మపూడి గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు జొన్న బోయిన పాపయ్య , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు గ్రామ నాయకులు చేతుల మీదగా చెరుకూరి రామయ్య 60000 రూ.రఘుపతి భూషయ్య 36000రూ. చెక్కులను మాజీ గ్రామ మాజీ ఉపసర్పంచి చెరుకూరి పూర్ణచందర్రావు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారం కర్ణాకరరెడ్డి నర్సిరెడ్డి, గోవర్ధన్ వెంకన్న మండల నాయకులు దిరిశాల వెంకటేశ్వర్లు, యరగొర్ల,హనుమంతరవు, మాదంశెట్టి హనుమంతరావు,చెరుకూరి ముత్తయ్య. మాజీ సర్పంచ్ మేళ్లచెరువు రాంప్రసాద్..మాదంశెట్టి సీతారాములు .గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకూరి సీతారాములు. చెరుకూరి కృష్ణారావు. అమరం అప్పారావు. మాదాస్ వెంకటేశ్వర్లు. బలుసుపార్టీ ఏసు, శేషయ్య .నాగేశ్వరరావు, మాదంశెట్టి హనుమంతరావు (ఆటో ).ముడుపు వీరభద్రం అమరం సత్యనారాయణ .మేళ్లచెరువు లక్ష్మీనారాయణ. బెల్లంకొండ రాకేష్ తదితరులు పాల్గొన్నారు,

# ఫార్మా క్రీడలో రైతులను బలి పశువులు చేసే కుట్ర



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఫార్మా పరిశ్రమ ఏర్పాటు విషయంలో అధికార పార్టీ కాంగ్రెస్ ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ అధికారంలో ఉండగా ప్రతిపక్షం లో ఉండగా మాటలు మార్చడం గమనిస్తే ఫార్మర్ క్రీడలో రైతులను బలి పశువులకు చేసే కుట్ర కనిపిస్తోందని వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా అధ్యక్షురాలు షేక్ నజిమా ఆదివారం ఓ ప్రకటనలో ఆరోపించారు . దాడీ జరిగిందని నేపథ్యంలో కేసు నమోదు చేయడం , వేధింపుల గురి చేయడం పోలీసులకు తగదని విమర్శించారు . టిఆర్ఎస్ అధికారంలో ఉండగా ప్రజాస్వామ్య విధానాలను విరుద్ధంగా పాలన సాగిస్తుందని , నియంతృత్వం పోకడలతో ఎక పక్షం గా నిర్ణయాలను తీసుకుంటుందని ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ నేడు అదే విధానాలను అదే నియంతృత్వ పోకడలతో పాలన సాగిస్తుందని లగిచర్ల ఉదంతం స్పష్టం చేస్తుందని తెలిపారు . లగి చర్ల లో ఫార్మా పరిశ్రమల ఏర్పాటు అంశం ను రైతుల ఏక అభిప్రాయంతోనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు .

# డా.తోట లక్ష్మణ్ కుమార్ సారధ్యంలో.. ఆదివారం టిఆర్ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ ప్రారంభం

## ముఖ్య అతిథులుగా ముగ్గురు మంత్రులు, ముగ్గురు ఎంపీలు, ఎమ్మెల్యేలు

## మీడియా సమావేశంలో డా.తోట లక్ష్మణ్ కుమార్ వెల్లడి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం నగరంలో ఆధునిక వైద్య సేవలతో వైరా రోడ్డులోని పాత ఆరోగ్య హాస్పిటల్ భవనంలో టీ ఆర్ ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ హాస్పిటల్ ను ప్రారంభిస్తున్నామని అధునాతన ఆర్థోపెడిక్ సర్జన్, ఖమ్మం 48వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు తోట గోవిందమ్మ, తోట రామారావు దంపతుల తనయుడు డా. తోట లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఖమ్మం లోని 48వ డివిజన్లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తాను ప్రారంభించుకోనున్న నూతన హాస్పిటల్ గురించి డా లక్ష్మణ్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా డా.లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆర్థోపెడిక్ వైద్య విభాగానికి సంబంధించి రింగ్ రీ కన్ స్ట్ర క్టివ్ సర్జరీలో తాను ప్రావీణ్యం కలిగి ఉన్నానని, ఖమ్మంలోని ఓ ప్రఖ్యాతిగాంచిన ఆర్థోపెడిక్ యాక్సిడెంట్ కెర్ హాస్పిటల్ లో నాలుగు వేలకు పైగా సర్జరీలు విజయవంతంగా పూర్తి చేసినట్లు డాక్టర్ లక్ష్మణ్ కుమార్ మీడియా తెలిపారు. వైద్యరంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకొని ప్రజల కోసం సేవా భావంతో పనిచేస్తానని తెలియజేశారు. తన ప్రాంత ప్రజలకు తక్కువ ధరకే ఆధునిక వైద్యం అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.

**ఆదివారం నూతన హాస్పిటల్ ప్రారంభం...**

**హాజరుకానున్న రాజకీయ ప్రముఖులు...** ఆదివారం ఖమ్మంలో నూతనంగా ప్రారంభించనున్న టీఅర్ ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ హాస్పిటల్ ను ప్రారంభించేందుకు ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు రేణుక చౌదరి, రామ సహాయం రఘురామిరెడ్డి, బీఆర్ఎస్ రాజ్యసభ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, కార్యక్రమంలో వీరితోపాటు మేయర్ పూనుకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్యే లు, కార్పొరేటర్లు, తదితరులు హాజరుకానున్నారని డా లక్షణ్ కుమార్ తెలిపారు. నేడు హాస్పిటల్ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లాలోని ప్రజలకు తన వంతుగా సేవా భావంతో తాను వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని ఆర్థోపెడిక్ సర్జన్ తోట లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్, ఖమ్మం నగరానికి చెందిన మాజీ కార్పొరేటర్ తోట రామారావు ఆయన సతీమణి ప్రస్తుత 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, అయన సతీమణి 51వ డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమ పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న : మాజీ ఎమ్మెల్యే సండ్ర



కల్లూరు నవంబర్ 17(ప్రజా జ్యోతి): కల్లూరు లోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయం నందు పోట్రు కిరణ్ స్వామి, కాటేపల్లి రజినీకాంత్ స్వామి తదితరుల ఇరుముడి కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అయ్యప్ప స్వాముల ఇరుముడి యాత్ర శుభప్రదంగా జరగాలని కాంక్షించారు.ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో సండ్ర పాల్గొన్నారు.కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ స్వామి, అయ్యప్ప స్వామి మాల దారులు మోటమర్రి వేణు స్వామి,సిటీ కేబుల్ సాగర్ స్వామి,గౌరవరపు కిషోర్ స్వామి,డి.సురేష్ స్వామి కల్లూరు,తల్లాడ మండల నాయకులు రెడ్డేం వీరమోహన్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ మేకల కృష్ణ, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి,నాయకులు రాచమళ్ళ నాగేశ్వర రావు,కొరకొప్పు ప్రసాద్ , భానోత్ కృష్ణ,మాజీ ఏఎంసి డైరెక్టర్ కట్టా ఆర్లప్ప,సోషల్ మీడియా ప్రతినిధి సిహెచ్ కిరణ్,మాజీ వార్డు సభ్యులు దార్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ డెడికేషన్ కమిషన్ చైర్మన్ కి వినతి పత్రం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :ఆదివారం ఖమ్మం నగరంలో కలెక్టరేట్ లో జరిగిన బీసీ కులాల ప్రజాభిప్రాయ సేకరణలో కార్యక్రమంలో భాగంగా బీసీ డెడికేషన్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు కి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా తరపున ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాల్సిన అవసరం ఎంత ఉందని అది జరగపోవటం వల్లే బీసీ సమాజంలో రాజ్యాధికారంలో వాటా రాకుండా పోతుందని ఇప్పటికీ గ్రామాల్లో బీసీలను కులాల కోరుతూనే పిలుస్తున్నారు ఈ స్థాయి భేదాలు పోవాలంటే ఖచ్చితంగా చట్టసభల్లో రాజ్యాధికారంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు జనాభా ప్రకారం అందిననాడే సమ సమాజం స్థాపన జరుగుతుందని స్వాతంత్ర ఫలాలు అందరికీ అందుతాయని అన్నారు. ఈ కులగనన ఒక మంచి పరిణామాన్ని దీనివల్లనే సమాజంలో కులాల వారీగా జనాభా లెక్కలు మాత్రం కాదు వారి సామాజిక కార్తిక పరిస్థితి కూడా అర్థమవుతుందని దాన్నిబట్టి ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు తీసుకురావడానికి అవకాశం ఉంటుందని ఈ దేశంలో కుల గణన ఎంతో అవసరమని అది స్వాతంత్రం రాకముందు కూడా జరిగిందని అని , ఇప్పుడు కూడా జరగాల్సిన అవసరం ఉందని, జరగపోవటం వల్లే స్థాయి భేదాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నల్ల మాస సుగుణ, ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్ గద్దె వెంకటరామయ్య కేతనబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యాచకులకు అన్నం సమర్పణ..





## స్వయంగా వెళ్లి అన్నం, తాగునీరు బాటిల్ ను అందించిన పెరుగు ప్రసాద్..

తల్లాడ, నవంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్): లిప్రస్తుత సమాజంలో ఎంతోమంది అట్టడుగు వర్గాలు కూడు లేక రోడ్ల వెంట యాచకులుగా జీవిస్తున్నారని, వారికి ఓ పూట కడుపునిండా అన్నం పెట్టాలన్నదే తన ఉద్దేశమని తల్లాడ మండలం మంగాపురం అడ్డరోడ్డులో ఉన్న ఆంటోనీ స్టూడియో అధినేత పెరుగు ప్రసాద్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన రోజంతా ఉపవాసం ఉండి ఖమ్మం జిల్లాలో రోడ్ల వెంట ఉన్న యాచకులకు అన్నం ప్యాకెట్లు, వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ప్రధాన రహదారులు, దేవాలయాలు, చర్చిలు, మసీదు వద్ద ఉన్న యాచకులకు అన్నప్రసాదాన్ని అందించి వారికి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా పెరుగు ప్రసాద్ మాట్లాడుతూ తనకున్న దాంట్లో కొంత పేదలకు దానం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అన్నం అందించేటప్పుడు వారిలో కనిపించే అనురాగం, ఆప్యాయత చూస్తే తన జన్మ ధన్యమవుతుందన్నారు. ప్రతి శనివారం అందరికీ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వెల్లడించారు. యాచకులు దేవుళ్ళతో సమానమని, వారిని ఎవరు చిన్న చూపు చూడకుండా తగిన సాయం చేయాలని, మానవతాదృక్పథంతో ఆలోచించి సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

## మా భూమిని ఇప్పించండి.

-మొదటిపేజీ తరువాయి

చెందడంతో భార్య ఈసాల సమ్మక్క తన భర్త ద్వారా తనకు సంక్రమించిన భూమిని తన భర్త, తన బాగోగులు చూసుకున్న ఈసాల చిన్న బుచ్చయ్య కుమారులైన సీతారాములు, లక్ష్మయ్య, వెంకన్న, కోటయ్యలకు ఎ 14.06కుంటల భూమిని సమాన భాగాలుగా వీలునామా రాసి ఇచ్చారు. అప్పటినుండి భూమిని సేద్యం చేసుకుంటున్నామని, అయితే తమ బంధువులైన కొందరు మా స్వాధీనంలో ఉన్న భూమిని పథకం ప్రకారం ఆక్రమించుకున్నారన్నారు. ఇటీవల కాలంలో తాము వ్యవసాయం చేసుకునేందుకు యత్నిస్తున్న సమయంలో ఈసాల వెంకన్న తన అన్న కుమారులతో కలిసి భూమిపైకి వెళ్లిన నేపథ్యంలో తన తండ్రి అన్నదమ్ములు వారి కుటుంబ సభ్యులు ఈ భూమి మాది అంటూ మీరు రావడానికి వీల్లేదు అని దౌర్జన్యంగా దాడులకు తెగబడిన సందర్భాలు ఉన్నాయన్నారు. భూమికి సంబంధించిన పత్రాలను, వీలునామా కాగితాలను తీసుకొని తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించినా సరిగా స్పందించట్లేదని, భూమిపైకి వెళ్తున్న సందర్భంలో దాడులు చేస్తుంటే పోలీస్ స్టేషన్ను ఆశ్రయించినా పోలీసులు సైతం పట్టించుకోవడంలేదని కంటతడితో ఆవేదన వ్యక్తం చేశారు. మా కుటుంబ సభ్యులపై దాడి చేసినట్లు రెండుసార్లు పోలీస్ స్టేషన్లో ఇప్పటికే ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్య తీసుకోలేదని అన్నారు. చట్ట ప్రకారం వీలునామా, ఇతర పత్రాలు కలిగి ఉన్న మాభూమి పైకి వెళుతుంటే అధికారులు, మా బంధువులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఉన్నతాధికారులకు జోక్యం చేసుకొని మా భూమిని మాకు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఈసాల రామక్క, భరత్, కృష్ణ కాంత్, సాయి, ఉదయ్, రామ్మూర్తి, కౌసల్య, రాధా తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్లకు ట్రాఫిక్ బాధ్యతలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ ఇబ్బందుల నియంత్రణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ట్రాఫిక్ నియంత్రణకు ట్రాన్స్‌జెండర్లను నియమించడంపై దృష్టిపెట్టాలని, ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా ప్రయోగాత్మకంగా ఈ నిర్ణయాన్ని అమలు చేయాలని సూచించారు.హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ట్రాన్స్‌జెండర్లను నియమించడంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గతంలో నిర్ణయించిన విధంగా తొలిదశలో రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ట్రాన్స్‌జెండర్ల సేవలు వినియోగించాలని సూచించారు.సిగ్నల్ జంపింగ్, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వెళ్లే వారిని నిరోధించేందుకు హోమ్ గార్డుల తరహాలో ట్రాన్స్‌జెండర్ల నియమించాలని చెప్పారు. నగరంలో నిర్వహించే డ్రంక్ అండ్ డ్రైవ్ సందర్భాల్లోనూ వారి సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. తద్వారా తాగి వాహనాలు(డ్రంక్ అండ్ డ్రైవ్) నడపే వారి సంఖ్యను తగ్గించవచ్చన్నారు.ట్రాన్స్‌జెండర్స్‌కు ఒక గుర్తింపు నివ్వడంతో పాటు వారికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. హోం గార్డ్ తరహాలో జీత భత్యాలు సమకూర్చేలా విధి విధానాలతో పాటు ప్రత్యేక డ్రెస్ కోడ్‌ను రూపొందించాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా ప్రయోగాత్మకంగా నిర్ణయాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు

## కాళోజి క్షేత్రం ప్రారంభానికి అంతా రెడీ

**వరంగల్ :** పుట్టుక నీది.. చావు నీది.. బ్రతుకంతా దేశానిది.. అని తన పెన్నుకు పదునుపెట్టి ప్రశ్నించారు కాళోజీ. ఆ ప్రజాకవి పుట్టిన గడ్డపై ప్రభుత్వం కాళోజీ పేరుతో కళాక్షేత్రాన్ని నిర్మించింది. ఈ కళాక్షేత్రం ప్రారంభానికి సిద్ధమైంది. దీనికి సంబంధించి ప్రత్యేకలు ఇలా ఉన్నాయి.తన కలానికి పదును పెట్టి ప్రజాకవి కాళోజీ నారాయణరావు అన్యాయాన్ని ప్రశ్నించారు. ఆయన తెలంగాణ సమాజానికి, ఉద్యమానికి స్ఫూర్తి. అలాంటి గొప్ప వ్యక్తిని స్మరించుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టింది. కాళోజీ సొంత గడ్డ వరంగల్లులో కాళోజీ కళాక్షేత్రాన్ని నిర్మించింది. ఆ కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. దీనికి సంబంధించిన ప్రత్యేకలు ఓసారి చూద్దాం. 1.2014లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానంలో కాళోజీ కళాక్షేత్రానికి శంకుస్థాపన చేశారు.

2.దాదాపు పదేళ్ల తర్వాత పనులు పూర్తయ్యాయి. వాస్తవానికి ఈ నెల 9న కాళోజీ జయంతి రోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. కానీ.. వాయిదా పడింది.

3.ఈ కళాక్షేత్రానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. 4.2 ఎకరాల స్థలంలో రూ.95 కోట్ల వ్యయంతో రెండు అంతస్తుల్లో భవనాన్ని నిర్మించారు.

4.హైదరాబాద్ నగరంలో ఉన్న రవీంద్ర భారతి కంటే పెద్దగా 1,150 మంది కూర్చునేలా భారీ ఆడిటోరియాన్ని నిర్మించారు. స్క్రీన్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది.

5.ఈ కళా క్షేత్రంలో అత్యాధునిక సౌండ్, లైటింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు



పాలేరు నవంబర్ 17 ప్రజా జ్యోతి : పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం జీళ్ళచెర్వు గ్రామానికి చెందిన బొమ్మగాని వెంకటేశ్వర్లు- జ్యోతి దంపతుల కుమారుడు బొమ్మగాని సతీష్- సౌమ్య వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ కూసుమచి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ .శ్రీనివాసరావు, సతీమణి కొండ. శ్రీ విజయ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వారికి వ్యవసాయ మోటర్లు కనిపిస్తే ఖతమే



కూసుమంచి సిఐ. సంజీవ్

పాలేరు నవంబర్ 17 ప్రజా జ్యోతి: పాలేరు నియోజకవర్గంలోనే కూసుమంచి మండలంలోని రైతుల పొలం వద్ద మోటారును దొంగలించిన వ్యక్తులను అరెస్టు చేసినట్లు కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్.ఐ. నాగరాజు తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలోని మోటారు దొంగతనాలు చేస్తున్నట్లు మోటారును దొంగతనాలు చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 20 కేజీల కాపరు వైరు 70 వేల రూపాయలు మోటార్ సైకిల్ స్వాధీనం పరచుకున్నట్లు వారు తెలిపారు కూసుమంచి మండల శివారులో క్రషర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్ మీద వస్తున్న లచ్చు శంకరును ఆపి పరిశీలించగా వారి వద్ద 20 కేజీల కాపరు వైరు దొరికిందని తెలిపారు. ఆ వైరు పాలేరు శివారులో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నట్లు వారు తెలిపారు. కూసుమంచి మండల పరిసరాల్లో నాయకన్ గూడెం చెందిన నాగేశ్వరరావు వైరు అమ్ముతున్నట్లు తెలిపారు. నాగేశ్వరావు కాపరు వైర్ ను హైదరాబాదులో అలియాస్ మహేష్ కు విక్రయించగా 70,000రూ/- స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. దానబోయిన నాగేశ్వరరావు, బుక్య. శంకర్, గుగులోతు లచ్చు, జోగు .యాది వీరు మొత్తం 28 మోటార్లను దొంగలించి అందులో కాపర్ వైర్ను వేరుచేసి ఒక్కొక్క మోటర్ కాపర్ వైర్ కు 3 వేల రూపాయలు అమ్మినట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు పేర్కొన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ నాగరాజు, కానిస్టేబుల్స్ శ్రీశైలం, గోపి హెూంగార్డ్స్ రాంబాబు, రమేష్ లను కూసుమంచి సీఐ. సంజీవ్ అభినందించారు.